www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 10 అక్టోబర్ 2023
5
చిత్తూరు



సాగుభూమిచ్చారు ఫలితమేదీ..?

- కొండలు.. గుట్టలు.. ఏం చేసుకోను దేవరా...
- షికారీల ఆవేదన



ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: సెంటు భూమిలేని షికారీలను ఆదుకుంటామని స్వయం ఉపాధి కల్పిస్తామంటూ ప్రభుత్వాలు గొప్పలు చెప్పుకుంటున్నాయి... సొంత ఇల్లు స్వయం ఉపాధి కోసం భూములు ఉచితంగా అందజేస్తున్న లెక్కలు చూపుతూ షికారీల జీవితాల్లో వెలుగులు నింపుతున్నట్లు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో చూస్తే దీనికి భిన్నంగా ఉంటోంది. గట్టిగా వర్షం వస్తే కూలిపోయే ఇండ్లు, ఎందుకు పనికి రాని కొండలు, గుట్టల భూములు రోజువారీ జీవనం కోసం రోడ్లపై గుడారాలు వేసుకొని పిల్లల ఆట వస్తువులు, పూసలు అమ్మకొని పొట్ట నింపుకుంటున్నారు. చిరిగిన బట్టలు, చింపిరి జుట్టు, సంకలో సంచి ఇదే స్వతంత్ర భారతంలో షికారీల పరిస్థితి.

కొండలు గుట్టలే షికారీల సాగుభూమి

చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలం దేవరగుడిపల్లి షికారీ కాలనీలోని 30 రికారీ కుటుంబాల్లో 20 కుటుంబాలకు 15 సంవత్సరాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సెంటు భూమిలేని షికారీలకు సర్వే నెంబర్ 237లో ఒక్కొ కుటుంబానికి 1.99 సెంట్ల సాగు భూమిని కేటాయించారు. ప్రభుత్వం ఉచితంగా సాగు భూమి పట్టాలు ఇవ్వడంతో పొంగిపోయారు. తీరా ఆ భూమిని దగ్గర వెళ్ళి చూస్తే సాగుకు ఏమాత్రం ఉపయోగపడని కొండలు, గుట్టలు, పెద్దపెద్ద బండరాళ్ళు దర్శనం ఇవ్వడంతో నాటి నుండి నేటి వరకు ఒక్క కూడా ప్రభుత్వం మంజూరు చేసిన సాగుభూమిలో సెంటు భూమి కూడా సాగు చేసుకోలేకపోయారు. ఆ నాటి నుండి నేటివరకు సాగు భూములు మంజూరు చేసిన షికారీలు ఆ భూములు సాగుకు ఏమాత్రం పని రావని సాగుకు ఉపయోగపడే భూములు మంజూరు చేయాలంటూ వెదురుకుప్పం రెవెన్యూ కార్యాలయం, కలెక్టర్ జిల్లా కార్యాలయం చుట్టూ తిరుగుతూ తమ గోడును అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేదు.

వెదురుకుప్పం మండలం దేవరగుడిపల్లి షికారీ కాలనీలో ఉన్న 30 షికారీ కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన సాగు ఏమాత్రం వారీ జీవితాల్లో వెలుగు నింపకపోగా బీడు భూమిగా నేటికీ దర్శనం ఇస్తోంది. మరోచోట సాగుకు అనుకూలమైన భూమిని మంజూరు చేయాలని షికారీలు కోరుతున్నారు. అలాగే సెంటు భూమిని అదే షికారీకాలనీకి చెందిన 10 కుటుంబాలకు సాగుభూమి కేటాయించాలని కోరుతున్నారు. కానీల పేరుతో షికారీలకు కేటాయించిన ఇండ్లు మొండి గోడలతో ఎప్పుడు కూలిపోతాయే తెలియని స్థితిలో ఉంటే వాటిల్లోనే జీవనం సాగిస్తున్నట్లు షికారీలు వాపోతున్నారు. కనీస మౌళిక వసతులైన తాగునీరు, విద్యుత్, రోడ్డు కూడా లేదంటున్నారు. నివాసయోగ్యమైన ఇండ్లు, సాగు చేసుకొనేందుకు వీలున్న భూములు, మౌళిక వసతులు కల్పించాలని షికారీలు కోరుతున్నారు.

భూమి ఇచ్చారు ఏం ప్రయోజనం..
- అపరంజి, షికారీ కాలనీ పెద్ద



నా పేరు అపరంజి వెదురుకుప్పం మండలం దేవరగుడిపల్లి షికారీ కాలనీ కులపెద్ద నాకు ప్రభుత్వం సర్వే నెంబర్ 237లో 1.99 సెంట్ల సాగు భూమి 15 సంవత్సరాల క్రితం ఇచ్చింది. మొత్తం కొండలు, గుట్టలే జేసిబితో చదను చేయాలంటే కనీసం రెండు లక్షలు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. పొట్టకూటి కోసం ఆట వస్తువలు, పూసలు అమ్మె నేను ఇంత ఖర్చు చేయాలే అలానే వదిలేశాను.

మా జీవితాలను మార్చండయ్యా..
- వాణిశ్రీ, షికారీ మహిళ



మా జీవితాలను మారుస్తాం అంటూ ప్రభుత్వం ఇండ్లు కటిస్తున్నా మౌళిక వసతులు లేవు. సాగు భూమి ఇస్తే ఎందుకూ పని రావడం లేదు. రోడ్లు పక్కన, సంతల్లో పూలు అమ్ముకొని జీవనం సాగిస్తున్నాను. ప్రభుత్వం నుండీ ఎలాంటి ఆర్థిక సాయం లేదు. పిల్లల్ని బడులకు పంపలేకపోతున్నాం. సాగుకు అనుకూలమైన భూములు కేటాయించాలి.

మా గోడు పట్టించుకోవడం లేదు..
- నూషర్, షికారీ



కొండలు, గుట్టలున్న సాగుభూమి ఇచ్చి చేతులు దులుపుకున్నారు. నాటి నుండీ నేటివరకు నాతో పాటు మా షికారీ కాలనీలోని 30 కుటుంబాలు పిల్లలతో సహా కనిపించిన వెదురుకుప్పం రెవెన్యూ కార్యాలయం చుట్టు తిరుగుతున్నాం. అలాగే అనేక సార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఏమాత్రం స్పందించడం లేదు. మా గోడు పట్టించుకొని న్యాయం చేయాలి.

ఆగని ఇసుక మాఫియా ఆగడాలు



నదిలోని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా అక్రమంగా తోడేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి- నగరి

నగరి రూరల్ మండలం, తెరని గ్రామానికి ఆనుకుని కుసస్థలి నదిలో ఇసుక మాఫియా ఆగడాలు ఆగడం లేదు. అందులో ప్రభుత్వ ఉత్తర్వులు, హైకోర్టు ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తూ ఇసుక మాఫియా తరచూ పరిమితి కన్నా ఎక్కువగానే నది నుంచి ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్నా సంబందిత అధికారులు.స్పందించడం లేదు. గత నెలలో దాదాపు ఎనిమిది అడుగుల మేరకు ఇసుకను తవ్వేసారు, ఇలా పరిమితి కన్నా ఎక్కువగా ఇసుక తవ్విస్తున్నారని తరని దళితవాడకు చెందిన యువకులు పలుమార్లు నగరి ఆర్డిఓకి, తహశీల్దార్, పోలీసులు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ అంటూ సంబంధిత అధికారులకు చర్యలు తీసుకోవాలని మొరపెట్టుకున్నారు. అయినా ఫలితం లేకపోవడంతో చదువుకున్న యువకులు నగరి కోర్టులో తమ గోడును జడ్జికి విన్నవించుకున్నారు. స్పందించిన నగరి కోర్టు సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి వివరణ కోరింది. అయితే తాము అన్ని రకాలుగా చర్యలు తీసుకుంటున్నామని ఆర్డిఓ తరపున, తహశీల్దార్ తరపున కోర్టులో వివరణ ఇచ్చుకున్నారు. ఇంతలో సుప్రీంకోర్టులో నుంచి ఆంధ్రరాష్ట్రం మొత్తం మీదగా ఎక్కడ ఇసుక తీసేందుకు అనుమతులు లేదంటూ కూడా స్టే ఆర్డర్ కూడా వచ్చింది. సుప్రీంకోర్టు స్టే ఆర్డర్ కాపీని కూడా నగరికోర్టులో తెరని దళితవాడకు చెందిన యువకులు సమర్పించారు. నగరికోట నుంచి రెవెన్యూ శాఖ అధికారులకు గట్టిగా ఆదేశాలు జారీ కావడంతో తాత్కాలికంగా ఇసుక తవ్వడాన్ని ఆపారు. అయితే ఇంతలో నగరి జడ్జి వారు శిక్షణ నిమిత్తం వెళ్లడంతో ఇసుక మాఫియా మళ్లీ యధాథధిగా రాత్రి, పగలు తేడా లేకుండా ఇష్టానుసారంగా ఇసుకను తీస్తున్నారు. తమ నది అక్రమ తవ్వకాలకి నిలయమవుతుందనే ఆవేదనతో స్థానిక దళితవాడ యువకులు గతవారంలో ఉదయం ఆరు గంటలకి ఇసుక తీసుకున్నటువంటి ట్రాక్టర్లను పట్టుకొని నగరి పోలీసులకు అప్పగించారు. నగరి పోలీసులు కూడా సంబంధిత ట్రాక్టర్ల మీద కేసు నమోదు చేసి జరిమానా విధించారు. అయితే సోమవారం ఉదయం నాలుగు గంటల నుంచి ఇసుక తీస్తున్నటువంటి ఇసుక సోదరులను ఉదయం 6గంటల ప్రాంతంలో స్థానిక దళితవాడ యువకులు ప్రశ్నించగా, దళితువాడ యువకులకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇంట్లోనే నగరి పోలీసులు కూడా సమాచారం అందివ్వడంతో పోలీసులు కూడా వెంటనే సంఘటన స్థలానికి వస్తున్నమని చెప్పారని, పోలీసులు సంఘటన స్థలానికి వస్తున్నారనే విషయం తెలుసుకున్న ఇసుకాసురులు అక్రమరవాణాను అడ్డుకుంటున్న దళితవాడ యువకుల మీద తిరగబడ్డ ఇసుకాసురులు యువకులను బలవంతంగా నెట్టేస్తూ తమ ట్రాక్టర్లను తీసుకొని పారిపోయారు. విషయంపై నగరి తహశీల్దార్ గాని, నగరి ఆర్డీవో గాని, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్మెంట్ వారు గానీ ఫిర్యాదు తీసుకునేందుకు నిరాకరించడంతోపాటు కనీసం దళితవాడకు చెందిన యువకులను తమ కార్యాలయాలు లోపలికి కూడా రానివ్వకుండా అవమానిస్తున్నారని యువకులు వాపోతున్నారు. నేటి ఉదయం నాలుగు గంటలకే ఇసుక తీస్తున్నటువంటి ట్రాక్టర్లను తాము సెల్ ఫోన్లో ద్వారా చిత్రీకరించామని, వాటిని సంబంధిత అధికారులకు కూడా సమర్పించామని, అధికారులు ఒకవేళ వారి మీద చర్యలు తీసుకోకపోతే తాము, తమ గ్రామీణ ప్రజలను సమీకరించి కలెక్టర్ కార్యాలయంలో నిరసన కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు.

స్పందనకు 386 అర్జీలు



స్పందన కార్యక్రమంలో అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: స్పందనలో వచ్చే సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.షన్మోహన్ పేర్కొన్నారు. సోమవారం చిత్తూరు జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే స్పందనలో జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, డిఆర్ఓ ఎన్.రాజశేఖర్‌తో కలసి జిల్లా నలుమూలల నుండి వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు. మొత్తం 386 అర్జీలు రాగా ఇందులో శాఖల వారీగా అర్జీల వివరాలు ఇలా ఉన్నాయి. రెవెన్యూ శాఖకు సంబంధించి 291, మండల లెవెల్ కో- ఆర్డినేటర్ కమిటీ 12, జిల్లా ఉపాధికల్పన శాఖ 1, ఎండోమెంట్ శాఖ 1, డ్వామా 3, విభిన్న ప్రతిభావంతుల శాఖ 1, నగరపాలక సంస్థ 8, మండల ప్రజాపరిషత్, చిత్తూరు1, పోలీసు శాఖ 7, ట్రెజరీ 1, మైన్స్ శాఖ 1, డిఎం అండ్ హెచ్ఓ 2, డి సి హెచ్ ఎస్ 7, ఎపిఎస్ పిడిసిఎల్ 1, ఏడి సర్వే శాఖ 2, నేషనల్ హైవే శాఖ 12, మండల ప్రజాపరిషత్ ఎస్ఆర్.పురం 1, హెచ్‌పిసిఎల్ 1, బిసి.వెల్ఫేర్ 1, డిసిసి బ్యాంక్ 1, మండల ప్రజాపరిషత్ జిడి.నెల్లూరు 1, ఇరిగేషన్ శాఖ 3, మండల ప్రజాపరిషత్ విజయపురం 1, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే శాఖ 1, హౌసింగ్ శాఖ 10, పెన్షన్, రేషన్ కార్డులు ఇతరులు 15, అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులు జిల్లా కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్, డిఆర్ఓకు తమ వినతులను అందజేశారు.

స్పందన వినతులకు సత్వర పరిష్కారం

కమిషనర్ అరుణ



అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ అరుణ

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సత్వరం పరిష్కరించాలని నగర కమిషనర్ డాక్టర్ జె.అరుణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. స్పందన వినతులపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు. వినతుల పరిష్కారంపై అధికారులు సకాలంలో నివేదికలో సమర్పించాలన్నారు. గతవారం అందిన వినతుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు. సోమవారం నాటి స్పందన కార్యక్రమంలో ఇంజనీరింగ్ 8, మెప్మా 2, ప్రజారోగ్య విభాగం 2, రెవెన్యూ1, టౌన్ ప్లానింగ్1 చొప్పున మొత్తం 14 వినతులు అందాయి. కార్యక్రమంలో సహాయ కమిషనర్ గోవర్ధన్, ఎంఈ గోమతి, ఎంహెచ్వో డాక్టర్ లోకేష్, మేనేజర్ తనూజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కార వేదిక 'స్పందన'

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రిషాంత్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు నేరుగా స్పందన కార్యక్రమంలో 28 ఫిర్యాదులను స్వీకరించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ సుధాకర్, ఎస్ఇబి అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి స్వీకరించారు. ఈ ఫిర్యాదులకు స్పందిస్తూ అడిషనల్ ఎస్పీలు బాధితుల ఎదుటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించేలా ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 28 ఫిర్యాదులు అందగా అందులో చీటింగ్ 1, కుటుంబ తగాదాలు 1, వేధింపులు 2, ఇంటి తగాదాలు 4, భర్త వేధింపులు 2, భూ తగాదాలు 9, ఆస్తి తగాదాలు 8, దారి తగాదాలు 1 వచ్చాయి.

అర్జీలు స్వీకరిస్తున్న అడిషనల్ ఎస్పీ శ్రీలక్ష్మి



విద్యుత్ ఛార్జీలు తగ్గించకుంటే పతనం తప్పదు

స్మార్ట్‌మీటర్లతో ఉచిత విద్యుత్తుకు మంగళం.. సిపిఎం, సిపిఐ, రైతు సంఘం నేతల ధ్వజం



ఆందోళన చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను మునుపెన్నడూ లేని విధంగా విపరీతంగా పెంచి ప్రజలపై భారం వేసిందని వచ్చే ఎన్నికల్లో ప్రజానీకం ఈ ప్రభుత్వాన్ని సాగనంపడం తథ్యమని వామపక్ష నేతలు ,రైతు సంఘం నాయకులు స్పష్టం చేశారు. సోమవారం వామపక్ష పార్టీల పిలుపుమేరకు విద్యుత్ ఛార్జీల పెంపుకు నిరసనగా రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద సిపిఎం, సిపిఐ రైతుసంఘం నేతలు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు వాడ గంగరాజు, నాగరాజు ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు టి.జనార్ధన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వద్ద 0.5% అదనపు అప్పు కోసమే విద్యుత్ సంస్కరణలను అమలుపరుస్తూ ట్రాన్స్ఫార్మర్స్, సబ్ స్టేషన్లను ప్రవేట్ పరం చేయడం వలనే విద్యుత్ ఛార్జీలను విపరీతంగా పెంచడం జరుగుతుందోదని తెలిపారు. గృహ విద్యుత్తు ప్రతినెలా బిల్లులు అమాంతంగా పెరిగిపోతున్నాయని దానితో ప్రజానీకం చెల్లించలేక లబోదిబో మనే పరిస్థితి నెలకొనిందని పేర్కొన్నారు. విద్యుత్ బిల్లులలో సర్దుబాటు చార్జీలు, ట్రూ అప్ ఛార్జీలు, ఇంధన సుంకం, సర్‌ఛార్జిల పేరుతో నెలనెలా ప్రజలపై భారాలు మోపుతున్నారని తెలిపారు. రైతాంగంకు ఇచ్చే ఉచిత విద్యుత్‌కు మంగళం పాడేందుకే వ్యవసాయం మోటార్లకు స్మార్ట్ మీటర్లు పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. వాటిలో కూడా కమిషన్లు కొట్టేందుకే 3,500 మీటర్‌ను 25వేలకు కొనుగోలు చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జీల పెంపు వలనే ప్రజాగ్రహానికి గురై అధికారం కోల్పోవాల్సి వచ్చిందని ఈ ప్రభుత్వానికి కూడా ఇక నూకలు చెల్లినట్లేనని తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఈనిరసన కార్యక్రమం వారం పాటు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి విసి గోపీనాథ్, సిపిఎం జిల్లా నాయకులు పి. చైతన్య, సిపిఐ నేతలు దాసరి చంద్ర, రఘు, విజయ గౌరీ, రమాదేవి, జమీలబీ, కుమారి, లతా, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

చిరుత కాదు.. నక్క..

భయపడాల్సిన పనిలేదు ఎఫ్ఆర్ఓ వెంకటసుబ్బయ్య.




జంతువుల గుర్తులను గుర్తిస్తున్న అటవీశాఖ అధికారులు, సిబ్బంది

ప్రజాశక్తి- వెదురుకుప్పం: మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ ఎర్రగుంటపల్లి వద్ద ఉన్న స్టోన్ క్రషర్ సమీపంలో మహిళపై చిరుత దాడి చేసిన సంగతి విధితమే. అయితే కార్వేటినగరం ఎఫ్ఆర్ఓ వెంకట సుబ్బయ్య, అటవీశాఖ అధికారులు చుట్టుపక్కల పరిశరాలను, అడుగు జాడలు, జంతువు మలం, మహిళకు అయిన గాయాలను పరిశీలించి అది చిరుత పులి కాదని, నక్క లేక ఆ జాతికి చెందిన జంతువు అని తేల్చారు. చిరుత దాడి చేసి ఉంటే ఒక ఇంచ్ పొడవున గాయాలు ఉండేవని, అంతేకాకుండా మనుషుల తల భాగం, గొంతుపైనే పులి దాడి చేస్తుందని తెలిపారు. స్థానికులు ఎవరూ భయపడాల్సిన పనిలేదని, ఒంటరిగా మహిళలు అటవీ ప్రాంత సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా అటవీశాఖ సిబ్బంది ఎర్రగుంటపల్లి అటవీ ప్రాంతంలో కూబింగ్ చేస్తున్నారని, రాత్రి వేళలో సిబ్బంది ఆ ప్రాంతంలో ఉంచుతామని తెలిపారు.



కార్వేటినగరం రేంజ్ డిప్యూటి ఎఫ్ఆర్ఓ కరణ్ సింగ్ మాట్లాడుతూ మహిళపై దాడి జరిగిన ప్రాంతానికి చుట్టుపక్కల వాటి గుర్తులు, మలాన్ని సేచరించనట్లు తెలిపారు. ఇవి కచ్చితంగా నక్కలే అని అవి సుమారు 20 కిలో మీటర్ల దూరం ప్రయాణం చేస్తాయని, ఒక చోట స్థిరంగా ఉండవని, ఎక్కువగా తెల్లవారు జాము నుంచి మధ్యాహ్నం లోపే దాడి చేస్తాయని తెలిపారు. మస్తులు ఎవరూ భయపడాల్సిన పనిలేదని సూచించారు.

సాగులో ఉన్న దళితులకు పాసుపుస్తకాలు ఇవ్వండి: కెవిపిఎస్



ఆర్‌డిఓ రాజశేఖర్‌కు వినతిపత్రం ఇస్తున్న కెవిపిఎస్ నాయకులు

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని సుద్ధగుండ్లపల్లి పంచాయతీ కూరగాయల కొత్తపల్లి దళితులు సాగు చేసుకుంటున్న భూములను ఆన్లైన్లో నమోదు చేయకుండా అగ్రకులాలకు చెందిన శ్రీనివాసులు శెట్టిపై ఆన్లైన్లో నమోదు చేసిన మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబుల్ రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి అన్నూరు ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం గ్రామస్తులతో కలిసి చిత్తూరులో కలెక్టర్ కార్యాలయంలో జరగనున్న స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్‌ను కోరినట్లు వారు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గత 65 సంవత్సరాలుగా చెట్టు పుట్ట కొట్టి చదును చేసి సాగులోకి తీసుకొచ్చిన దళితులకు వారి పేర్ల మీద ఆన్లైన్లో భూములు నమోదు చేయకుండా, గ్రామానికి చెందిన శ్రీనివాసులు శెట్టి పేరు మీద ఆన్లైన్లో నమోదు చేశారని అన్నారు. గత 65 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న సాగు చేసుకుంటున్న దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని అవినీతికి పాల్పడి ఆన్లైన్లో శ్రీనివాసులు శెట్టిపై రికార్డులు నమోదు చేసిన అధికారులపైన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసులు శెట్టిపై రికార్డ్ అయిన వన్ బి, అడంగల్ పాస్ పుస్తకాలను రద్దుచేసి దళిత కుటుంబాలైన మొగిలిప్ప, వెంకటేశు, వెంకటప్ప, లక్ష్మమ్మ, కొండప్ప, హనుమంతు, సంబంధించిన వారు భూములు సాగు చేసుకుంటున్నా వారి పేర్లపై ఆన్లైన్ రికార్డులలో నమోదు చేసి పాసుపుస్తకాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సభ్యులు, కెవిపిఎస్ నాయకులు క్రిష్ణప్ప, పాపులప్ప, కష్ణప్ప, కొండప్ప తదితరులు పాల్గొన్నారు.

వీవోఏల సమస్యలపై

నేటి నుంచి 36 గంటల ధర్నా

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఎపి వెలుగు వీవోఏ (యానిమేటర్స్) ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరతూ ఈ నెల 10 -11 తేదీల్లో 36 గంటల పాటు ధర్నా, వంట వార్పును జయప్రదం చేయాలని ఏపీ వెలుగు వీవోఏల జిల్లా గౌరవాధ్యక్షులు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం 10 గంటలకు చిత్తూరు కలెక్టరేట్ దగ్గర జరిగే ఈ కార్యక్రమంలో వీవోఏలందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వీవోఏల సమస్యలు పరిష్కారం చేయకుండా గత నాలుగు సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికైనా వీవోఏల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాబోయేది ఎన్నికల కాలమే అని గుర్తుపెట్టుకోవాలని లేకుంటే వైసిపి ప్రభుత్వానికి వీవోఏళ్లంతా ప్రజల ఐకమత్యం చేసి బుద్ధి చెప్పేందుకు సిద్ధం అవుతారని హెచ్చరించారు. వీవోఏల కాలపరిమితి సర్కులర్ రద్దు చేయాలని, సి.బి.ఓ.హెచ్.ఆర్ పాలసి అమలు చేయాలని, 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, విఓల మెర్జ్ ఆపాలి, అన్ని రకాల బకాయిలు చెల్లించాలని, లోకో యాప్ వర్క్ కోసం 5 జి మొబైల్ ప్రభుత్వమే ఇవ్వాలని, వాలంటీర్ ఐడితో విఓఎతో పనిచేయించరాదని, విఓఎ ఐడి ద్వారా పనిచేయించాలని, 15 సంఘాల లోపు ఉన్న విఓఏ లకు వేతనాలు చెల్లించాలని, విఓల మెర్జ్ వలన ఉపాధి కోల్పోయిన విఓఏలకు నష్టపరిహారం ఇవ్వాలనే డిమాండ్ల సాధన కోసం చిత్తూరు జిల్లాలోని వీవోఏలు అంతా 36 గంటల ధర్నా, వంటవార్పు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.

పోలీస్ మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందిస్తున్న జిల్లా ఎస్పీ రిషాంత్ రెడ్డి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: ఆర్మ్డ్ రిజర్వులో విధులు నిర్వహిస్తూ గత నెల 11వ తేదీన అనారోగ్యంతో మరణించిన ఏఆర్ఎస్ఐ కమలనాథరెడ్డి సతీమని కె.విజయలక్ష్మికి సోమవారం ఐడిఆర్ఎఫ్ ఫండ్ నుండి రూ.1,00,000 చెక్కును జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి చిత్తూరు పోలీస్ ఆఫీస్ నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్ మరియు పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఉదయ కుమార్ సమక్షంలో అందజేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మతుడి కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

దసరా మహోత్సవాలకు ఆహ్వానం



గంగమ్మ దసరా ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందిస్తున్న ఈవో

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: బోయకొండ గంగమ్మ దేవస్థానం దసరా మహోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 15 నుండి 23వ తేదీ వరకు జరిగే దసరా మహోత్సవాలకు జిల్లా కలెక్టర్ ఎస్. షన్మోషన్ ఆహ్వానించారు. సోమవారం ఇందుకు సంబంధించిన ఆహ్వానపత్రికను అమ్మవారి ప్రసాదాలను బోయకొండ ఈవో బి.చంద్రమౌళి జిల్లా సచివాలయంలో కలెక్టర్ జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారికి అందజేశారు. ఆయన వెంట దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ జె.ఏకాంబరం ఉన్నారు.



గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్ష

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండలం పరిధిలోని 21 పంచాయతీలలో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ తో ఉన్న అధికారుల తో విసి అనంతరం తహశీల్దార్ కుమారస్వామి సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో సాయంత్రం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా తహశీల్దార్ మాట్లాడుతూ 2003 సంవత్సరం పైబడి ఇచ్చిన డికెటి పట్టాలు కి సంబంధించి డి ఫామ్ పట్టా, వన్ బి అడంగల్ కలెక్టర్ ఆఫీస్ వారు ఇచ్చిన చెక్ లిస్ట్ ప్రకారం రికార్డ్ చేసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యం: ఎంపిపి

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: అందరికీ ఆరోగ్యం ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ అమరావతి అన్నారు. సోమవారం మండలంలోని కీర మండ సచివాలయంలో తుంబ కుప్పం ప్రాథమిక వైద్యులు లోహిత్ చెంగల్ రాయుడు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అమరావతి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం జగన్ అన్న సురక్ష ప్రారంభించిందని గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇది ఎంతో మేలైన పని అన్నారు. అనంతరం పలువురికి వైద్య పరీక్షలు చేసి తగిన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజా, ఎంపీటీసీ రవీంద్ర, ఇన్‌చార్జ్ తహశీల్దార్ అనిల్ కుమార్, ఇన్‌చార్జి ఎంపీడీవో హరి ప్రసాద్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంగల్ రాయల్, నాయకులు నరసింహులు, సాంబశివ, పలువురు సచివాలయ, వైద్య , అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

బుక్కాపట్నంలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి - గంగాధరనెల్లూరు: మండలంలోని బుక్కా పట్నం గ్రామ సచివాలయం పరిధిలో సర్పంచ్ మునిరాజా రెడ్డి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహించారు. సోమవారం గంగాధర నెల్లూరు ఎంపీపీ అబ్బు అనిత, ఎంపీడీవో శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తూ, ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఒక్క రూపాయి ఖర్చు లేకుండా అందరికీ అందుబాటులో ప్రజల దగ్గరికే జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ఏర్పాటు చేసిందన్నారు. సర్పంచ్ మునిరాజారెడ్డి మాట్లాడుతూ క్యాంప్ లో వివిధ రోగాలకు సంబంధించి ఇక్కడ వైద్య పరీక్షలు చేస్తారని , ఇక్కడ వీలు కానీ జబ్బులకు ఆరోగ్యశ్రీ పథకం క్రింద సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు పంపిస్తే వినియోగించుకోవాలని కోరారు. గత 15 రోజులుగా ఈ క్యాంపునకు సంబంధించి వాలంటీర్ లతో సర్వే చేసి, మరుసటి రోజు ఏఎన్ఎం, ఎంఎల్ హెచ్ పి ద్వారా ప్రాథమిక పరీక్షలు చేశారన్నారు .ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి రాఘవేంద్ర రాజు, స్పెషలిస్టులు డాక్టర్స్ భరత్, లక్ష్మీపతి, కంటి డాక్టర్ శాలిని, డాక్టర్స్ దివ్య, షర్మిల, ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శులు రవీంద్ర, వెంకట రమణ, ఎఎన్ఎంలు, ఎంఎల్ హెచ్ పీలు, అంగన్‌వాడీ వర్కర్స్, ఆశా వర్కర్స్ ప్రజలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

ప్రజాశక్తి -గంగాధర నెల్లూరు: ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా చంద్రబాబు నాయుడు రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి కావడం ఖాయమని జిల్లా సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి ముని చంద్రారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు స్వామిదాస్, జయశంకర్ నాయుడులు అన్నారు. ఈ సందర్భంగా గంగాధరనెల్లూరు సోమవారం బాబుతో నేనులో భాగంగా నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ థామస్ ఆదేశాలతో చేపట్టిన టిడిపి రిలే నిరాహార దీక్ష సోమవారం 28వ రోజుకు చేరింది. ఈ కార్యక్రమంలో నేతలు హరిబాబు నాయుడు, క్రిష్ణమూర్తి నాయుడు, లోకనాథ్ రెడ్డి, వెంకటేష్, చిదంబరం, అరుల్ నాథన్, మాధవరెడ్డి పాల్గొన్నారు.

సర్పంచ్ ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష

ప్రజాశక్తి -గుడిపల్లి: గుడిపల్లి మండలం కనమనపల్లి గ్రామ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష.. కార్యక్రమం స్థానిక సర్పంచ్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీలోని సుమారు 258 మంది ఈ కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. ఇందులో ఉచిత మందులు, ఉచిత ఆపరేషన్ల కోసం సిఫారసులు చేశారని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మార్వో, ఎంపీడీవో అధికారులు కానమనపల్లి గ్రామపంచాయతీ వైసిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

టిడిపి మంచి నాయకున్ని కోల్పోయింది..

- పిఎస్ మునిరత్నం

ప్రజాశక్తి -గుడిపల్లి: గుడిపల్లి మండలం గుడిపల్లి గ్రామపంచాయతీ గుడిపల్లి గ్రామానికి చెందిన ఎం. రాజప్ప ఈ పంచాయతీలో సుమారు 25 సంవత్సరాల నుండి టిడిపి సానుభూతిపరుడుగా టిడిపి అభ్యర్థిగా ఏకగ్రీవంగా ప్రత్యక్ష ఎన్నికల్లో సర్పంచిగా గెలుస్తూ టిడిపి బలోపేతానికి కృషిచేసిన నాయకుడు ఎం రాజప్ప మృతి చెందడం టిడిపిలో మంచి నాయకున్ని కోల్పోయామని నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పిఎస్ మునిరత్నం ఈ సందర్భంగా సోమవారం పేర్కొన్నారు.ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు టిఎం బాబు నాయుడు, మాజీ జడ్పిటిసి బెట్టప్ప నాయుడు, డాక్టర్ వెంకటేష్, దళిత నాయకుడు సుబ్రమణి, లక్ష్మీపతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

క్రీడా సామగ్రి వితరణ

ప్రజాశక్తి- యాదమరి: కె.గొల్లపల్లె ఉన్నత పాఠశాలను నెదర్లాండ్‌కు చెందిన దంపతులు డాక్టర్ పిట్ క్రూసింగా(75), అలి గ్లాండ్ (70) గణిత టీచర్ కనకాచారి మిత్రుడు ఆర్.స్టాండ్లీ సమక్షంలో పాఠశాలకు విచ్చేసి సందర్శించారు. ఈసందర్భంగా వారు ప్రధానోపాధ్యాయురాలు ఏపీ లలితను ప్రశంసించి ఓ జ్ఞాపికను అందజేశారు. అంతేకాకుండా రూ.10వేలు విలువల క్రీడా సామగ్రిని అందజేశారు. అనంతరం దేశీయ సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పాల్గొని నృత్యం చేశారు. వీరిని హెచ్ఎం, ఉపాధ్యాయులు శాలువతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కనకాచారి, మురళీధరన్, వాణి, భాస్కర్ రెడ్డి, మదన్మోహన్ రెడ్డి, మధుసూదన్, నరసింహారెడ్డి, జి. భారతి, సుల్తాన్, చిట్టిబాబు, సవిత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట 108 ఉద్యోగుల నిరసన

పజాశక్తి- చిత్తూరుఅర్బన్: 108 ఉద్యోగులను విద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్టు ఉద్యోగులుగా గుర్తించాలని 108 యూనియన్ నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఎన్నో ప్రాణాలను కాపాడుతున్నామని, కరోనా సమయంలో కూడా అత్యుత్తమ సేవలను అందించామని తెలిపారు. జీతాలు సక్రమంగా అందకపోయినా, సేవాభావంతో, నిజాయితీగా డ్యూటీలు చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో 108 ఉద్యోగులను వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్టు ఉద్యోగులుగా చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, 108లో ఉద్యోగులకు వైద్యశాఖలోని ఉద్యోగాలకు వైటేజే మార్కులను ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బాబ్జాన్, కార్యనిర్వాహణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలు కోమల, 108 సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న సురక్షతోనే నాణ్యమైన వైద్యం

- డిప్యూటీ సీఎం కుమార్తె కృపా లక్ష్మి

ప్రజాశక్తి -కార్వేటినగరం : జగనన్న సురక్షతోనే పేదలకు నాణ్యమైన వైద్యం అందుతుందని డిప్యూటీ సీఎం కుమార్తె కృపాలక్ష్మి అన్నారు. సోమవారం కత్తెరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి సర్పంచులు నవీన గుణవతి లోకనాథం నాయుడు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కుమార్తె మాట్లాడుతూ ప్రతి పేదవారు ఆరోగ్యకరంగా ఉండాలని ఉద్దేశంతోనే సీఎం జగన్ మోహన్ రెడ్డి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. జగనన్న లాంటి సీఎంలు యుగానికి ఒక్కరే ఉంటారని తెలిపారు. ప్రతి ఇంటికి వలంటీర్లు, ఆశ వర్కర్లు వెళ్లి పూర్తి వివరాలు సేకరించి ఉచితంగా అందులో పంపిణీ చేయవచ్చన్నారు.అనంతరం ఎంపీపీ లతబాలాజీ మాట్లాడుతూ ఇప్పుడున్న కాలంలో వయసు కలిగిన పెద్దలను పట్టించుకోని పరిస్థితిలో జగనన్న అడుగు ముందుకు వేసి పెద్దలకు కూడా నేను ఉన్నాను అంటూ ఈ జగనన్న తీసుకొచ్చారని తెలిపారు.

జగనన్న సురక్షను తనిఖీ చేసిన నోడల్ అధికారి

కత్తెరపల్లిలో జరుగుతున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జగనన్న సురక్ష నోడల్ అధికారి డాక్టర్ రవి రాజు ఆకస్మికంగా తనిఖీ చేసి, రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ మురళి, వైద్య అధికారులు డాక్టర్లు గోపీనాథ్, శశి, భువనేశ్వరి, హేమశ్రీ, శశాంక్, హెచ్‌ఎం హేమాద్రి, ఉప సర్పంచ్ కుప్పయ్య, వైసిపి నాయకులు పద్మనాభరెడ్డి, దాము, కార్యదర్శి జయచంద్ర, బిల్ కలెక్టర్ హరికృష్ణ, శేషాద్రి, ధనశేఖర్ వర్మ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగులో ఉన్న దళితులకు పాసుపుస్తకాలు ఇవ్వండి..



ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండలంలోని సుద్ద గుండ్లపల్లి పంచాయతీ కురంగాయల కొత్తపల్లి దళితులు సాగు చేసుకుంటున్న భూములను ఆన్లైన్లో నమోదు చేయకుండా అగ్రకులాలకు చెందిన శ్రీనివాసులు శెట్టి పై ఆన్లైన్లో నమోదు చేసిన మండల రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హంగేరి ఓబుల్ రాజు, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నూరు ఈశ్వర్ పేర్కొన్నారు. సోమవారం గ్రామస్తులతో కలిసి చిత్తూరులో కలెక్టర్ కార్యాలయంలో జరగనున్న స్పందన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ను కోరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 65 సంవత్సరాలుగా చెట్టు పుట్ట కొట్టి చదును చేసి సాగులోకి తీసుకొచ్చిన దళితులకు వారి పేర్ల మీద ఆన్లైన్లో భూములు నమోదు చేయకుండా, గ్రామానికి చెందిన శ్రీనివాసులు శెట్టి పేరు మీద ఆన్లైన్లో నమోదు చేశారని అన్నారు.గత 65 సంవత్సరాలుగా అనుభవంలో ఉన్న సాగు చేసుకుంటున్న దళిత కుటుంబాలకు న్యాయం చేయాలని అవినీతికి పాల్పడి ఆన్లైన్లో శ్రీనివాసులు శెట్టిపై రికార్డులు నమోదు చేసిన అధికారుల పైన చర్య తీసుకోవాలని శ్రీనివాసులు శెట్టి పై రికార్డ్ అయిన వన్ బి, అడంగల్ పాస్ పుస్తకాలను రద్దుచేసి దళిత కుటుంబాలైన మొగిలిప్ప, వెంకటేశు,వెంకటప్ప,లక్ష్మమ్మ, కొండప్ప, హనుమంతు, సంబంధించిన వారు భూములు సాగు చేసుకుంటున్నా వారి పేర్లపై ఆన్లైన్ రికార్డులో నమోదు చేసి పాసు పుస్తకాలు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ సభ్యులు,కెవిపిఎస్ నాయకులు క్రిష్ణప్ప,పాపులప్ప, కృష్ణప్ప,కొండప్ప పాల్గొన్నారు.

వేద విశ్వవిద్యాలయంతో పలు సంస్థలు ఎంఓయులు

ప్రజాశక్తి - క్యాంపస్: తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నడుస్తున్న శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయంలో పబ్లికేషన్ విభాగంలో జరుపబడుతున్న తాళపత్రాల డిటిలైజేషన్ ప్రక్రియను చూసి ఉప కులపతులు ఆచార్య రాణీ సదాశివమూర్తిని కలిసి పలు సంస్థలు ఎంవోయూ కుదుర్చుకున్నాయి. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆర్కైవ్స్ డైరెక్టర్, ప్రాచ్య తాళపాత్ర గ్రంథము డైరెక్టర్ డాక్టర్ వి.రంగరాజు ఆధ్వర్యంలో ఉన్నటువంటి తాళపత్రములను శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ సహకారంతో డిజిటలైజేషన్ చేయుటకు గాను వేద విశ్వవిద్యాలయంతో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ముందు విడతగా 15 తాళపత్రములను ఉన్నటువంటి ఆలిత్యలోనే వారి ఆధీనంలో ఉన్న మూడువేల తాళ పత్రాలను వేదవిశ్వవిద్యాలయ సహకారంతో డిజిటలైజేషన్ చేయనున్నారు. కడపకు చెందిన యోగివేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నడపబడుతున్న సిపి బ్రౌన్ లాంగ్వేజ్ రీసెర్చ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉన్న తాళ పత్రాలను డిజిటలైజేషన్ చేయుటకు డైరెక్టర్ ఆచార్య టి. రామ్‌ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంఓయూ కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కులసచివులు డాక్టర్ రాధేశ్యామ్, బద్వేలుకు చెందిన కవియిత్రి మెల్ల సాహిత్య పీఠం అధ్యక్షులు విద్వాన్ జి.హనుమంతరావు, యోగి వేమన విశ్వవిద్యాలయ ఆచార్యులు ఎం.మల్లికార్జున్ రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యకు పాల్పడ్డ వ్యక్తి మృతి

ప్రజాశక్తి -బంగారుపాళెం: ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. సిఐ నాగరాజు రావు ఇ కథనం మేరకు.. తవణంపల్లి మండలం రామనాయుడుపాలెం చెందిన దైవప్రసాద్ నాయుడు (66) ఈనెల ఒకటో తారీఖున బంగారుపాలెం మండలం బొమ్మాయపల్లి పంచాయతీ వజ్రాలపురం సమీపంలో విషపు గుళికల మందు తీసుకొని స్పృహ తప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి ప్రథమ చికిత్స బంగారుపాళెంలో మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందిన ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణంగా గుర్తించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



ఎస్ఐని కలిసిన ఎస్సీ, ఎస్టీ మండల సభ్యులు

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: ఎస్సీ, ఎస్టీ మండల యూనియన్ లీడర్ బి.వో సుబ్రహ్మణ్యం నాయకత్వంలోని ఎస్సీ ఎస్టీ గ్రామాల యూనియన్ లీడర్లు కలిసి బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్ కు చేరుకుని స్థానిక ఎస్ఐ మోహన్ కుమార్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ యూనియన్ లీడర్ సుబ్రహ్మణ్యం, బిఎస్పి పలమనేరు నియోజకవర్గం అసెంబ్లీ శాసనసభ్యులు సురేంద్ర, సౌందర్య రాజన్, రామనపల్లి బాబు, టిడిపి కార్యకర్త బురిశెట్టిపల్లి చలపతి, గ్రామ గ్రామాల నుంచి వచ్చిన ఎస్సీ ఎస్టీ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి- కుప్పం : కుప్పం పట్టణంలోని బి ఆర్ డి ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందని ఆసుపత్రి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ఆసుపత్రి ప్రారంభించి సోమవారం నాటికి సంవత్సరం రోజులు పూర్తి చేసుకున్నట్టు తెలిపారు. గత సంవత్సరం రోజులుగా తమపై నమ్మకంతో ఆసుపత్రి అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఆసుపత్రి వార్షికోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారి ఈ శిబిరంలో రెండు వందల మందికి పైగా పాల్గొన్నట్టు తెలిపారు. వీరిద్దరిని పరీక్షించిన వైద్యులు వారి ఆరోగ్యం పై తగిన సలహాలు సూచనలు అందించడంతోపాటు ఉచిత మందులు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిత, డాక్టర్ అమీనాజేబా, డాక్టర్ ఉదయ్, డాక్టర్ హేమంత్, డాక్టర్ తిలక్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.




ముందస్తు ఆరోగ్య పరిరక్షణకే వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -పెద్దపంజాణి: ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ముందస్తు ఆరోగ్య పరీక్షలు అవసరమని మండల వైద్య అధికారి మురళీక్రిష్ణా అన్నారు.సోమవారంమండలంలోని లింగాపురం గ్రామ సచివాలయం పరిధిలోని తులసిమునెమ్మ గుడి ప్రాథమిక పాఠశాలలో సర్పంచులు రుద్ర మూర్తి నాయుడు, భాస్కర్,ఎంపీటీసీ గురుమూర్తి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా స్పెషలిస్ట్ వైద్య అధికారులు రెడ్డి హేమంత్, జనరల్ సర్జన్ శ్రీనివాస్, మురళికృష్ణ, మౌనిక జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంలో మధుమేహం,రక్తపోటు, కంటి చికిత్సలు,వంటి సాధారణ చికిత్సలకు వైద్యం అందించారు.ఈ కార్యక్రమంలో 245 మందికి చికిత్సలందించి ముగ్గురికి మెరుగైన వైద్యం కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు వైద్యాధికారి మురళీకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో,మండల విద్యాధికారి, పంచాయతీ కార్యదర్శులు జీవిత,హరిత, అంగన్వాడి సూపర్వైజర్ శారద, సచివాలయ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

610 మంది రోగులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-రొంపిచెర్ల: రొంపిచెర్ల బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరంలో 610 మంది రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసినట్లు డాక్టర్ దినేష్ కుమార్ నాయక్ తెలిపారు. రొంపిచెర్ల-1, రొంపిచెర్ల గ్రామ సచివాలయ పరిధిలలో వాలంటీర్ల దగ్గర ముందుగానే పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. అయితే వైద్య శిబిరంలో 610 మంది పరీక్షలు చేయించుకున్నారన్నారు. రోగులకు ఉచితంగా పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశామని తెలిపారు. పులిచెర్ల ఐసీడీఎస్ పరిధిలోని సూపర్వైజర్ శిరీష ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు పౌష్టికాహారంతో తయారుచేసిన వంటలను రోగులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర, వైద్యులు రిజ్వాన్, హరిప్రియ, ఎంపీటీసీ లు సిరాజున్నిసా, రహీమాబీ, సర్పంచ్ అన్సర్ బాషా, పంచాయతీ కార్యదర్శులు నాగరాజ, రవిచంద్రబాబు, ఎం ఎల్ హెచ్ పీ లు గీతాశ్రీ, భారతి, ఆరోగ్య కార్యకర్తలు గాయత్రి, వెంకటేశ్వరి, సుమిత్ర, వార్డు మెంబర్లు లక్ష్మయ్య, చిన్ననాగరాజ, రాజాసాహెబ్, వైసిపి నాయకులు రవీంద్ర నాథ్ రెడ్డి, సురేంద్ర నాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



వైద్యపరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు

చిరు వ్యాపారుల పొట్ట కొట్టి అక్రమ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణమా?

ప్రజాశక్తి-నగరి: గత 30 సంవత్సరాలుగా నగరి పట్టణ పరిధిలోని సంత మైదానంలోనూ, టవర్ క్లాక్ చుట్టుపక్కల పండ్లు, పూల,ఇతర చిరు వ్యాపారస్తులు వ్యాపారాన్ని కొనసాగించుకుంటున్నారని, అందుకు మున్సిపల్ శాఖకు వారి నిర్ణయం మేరకు పన్నులు సైతం చెల్లిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అలా కాకుండా రోజా, వైసీపీ నాయకులు తమ కమీషన్ లు, తమ పార్టీ నాయకులకు షాపులు కేటాయించడం కోసం షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తారా అని , చిరు వ్యాపారులకు తాను అండగా వుంటానని నగరి నియోజకవర్గ టిడిపి నాయకులు గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. ప్రస్తుతం మున్సిపల్ శాఖ మున్సిపల్ కార్యాలయం నుంచి 31 షాపుల నిర్మాణానికి భూమి పూజ చేయడంతో తమ వ్యాపారాలు దెబ్బతింటున్నాయని, తమకు న్యాయం చేయాలని ,ఆ గదుల కేటాయింపు తమకు తెలియదని, ఎన్నో సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటున్న తాము నాయకుల పై ఆధారపడి గదులు అద్దెకి తీసుకొని పరిస్థితి వచ్చే అవకాశం ఉన్నందున తమను ఆదుకోవాలని నగరి టిడిపి ఇన్చార్జి గాలి భాను ప్రకాష్ కు చిరు వ్యాపారస్తులు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరు వ్యాపారుల పొట్ట కొట్టి అక్రమంగా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణమా..?'అని మున్సిపల్ అధికారులను ప్రశ్నించారు.

టిడిపి నాయకులు గాలి భాను ప్రకాష్



విభిన్న ప్రతిభావంతులకు ప్రత్యేక జాబ్ మేళా

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్ : ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు జాబ్ మేళాను (ఉద్యోగ శిబిరం) యూత్ ఫార్ జాబ్స్ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 11న తిరుపతి ఎస్వియూ ఎంప్లాయెమెంట్ ఆఫీసు కాంపౌండ్ శ్రీనివాస ఆడిటోరియం దగ్గర, తిరుపతిలో నిర్వహిస్తారని తెలిపారు. విభిన్న ప్రతిభావంతులు జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని విభిన్న ప్రతిభా వంతుల, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు ఏవై. శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఔత్సాహితులకు రెండు నెలల శిక్షణ ప్రారంభం

ప్రజాశక్తి - క్యాంపస్: ఆచార్య ఎన్‌జి.రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనస్థానం పరిధిలో అమలవుతున్న అగ్రిబిజినెస్ ఇంక్యుబేటర్ వారు ఎంపికైన ఆరవ బ్యాచ్ ఔత్సాహికులకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సహపరిశోధన సంచాలకులు డాక్టర్ సి.రమణ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ డి.భారతి ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా ఎస్వి వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి, ప్రత్యేకఅతిథిగా అగ్రిబిజినెస్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్ అండ్ హెడ్ డాక్టర్ పివి.డాక్టర్ సత్యగోపాల్ పాల్గొన్నారు. అగ్రి బిజినెస్ మేనేజర్ లక్ష్మీతులసి అతిథులను వేదిక మీదికి ఆహ్వానించిన అనంతరం ఇంక్యుబేటర్ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి 2019 నుంచి అంగ్రూ అగ్రిబిజినెస్ ఇంక్యుబేటర్ ప్రగతిని వివరించారు. అధ్యక్షులు డాక్టర్ సి.రమణ మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించి వ్యవసాయ అభివద్ధికి వ్యవసాయం ద్వారా రెండింతలు ఆదాయం వంటి ఆశయాలు వర్సిటీలు ప్రభుత్వ శాఖల ద్వారానే కాక గ్రామీణ ప్రాంతాల్లో సమస్యల పరిష్కార దిశగా ఏర్పాటు చేసే అంకుర సంస్థల ద్వారా కూడా సాధించవచ్చని తెలిపారు. డాక్టర్ జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఐదు బ్యాచులను విజయవంతంగా పూర్తి చేసి 192 మందికి శిక్షణ ఇవ్వడమే కాకుండా 56 అంకుర సంస్థలకు దాదాపు 405 లక్షల రూపాయలను గ్రాంటుగా అందించిన అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్‌ను అభినందిస్తూ వివిధ రాష్ట్రాల నుంచి ఆరవ బ్యాచ్‌కు ఎంపికైన ఔత్సాహికులు ఈ రెండు నెలల శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, ఒరిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాలకు చెందిన 49 మంది ఔత్సాహికులు, పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, ఇంకుబేటర్ సిబ్బంది లక్ష్మి తులసి, అశ్విక్, సంతోష్, రమాదేవి పాల్గొన్నారు.

ఔషధాల తయారీ పై విద్యార్థులకు అవగాహన: విసి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఔషధాల తయారీ విధానంపై విద్యార్థులకు పూర్తిస్థాయి అవగాహన ఆవశ్యకమని శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య డి.భారతి పేర్కొన్నారు. శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో ఫార్మాసిటికల్స్ విద్యార్థులకు డిబిటీ బిల్డర్ ప్రాజెక్ట్ లెవెల్ వన్, ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్స్ టెక్నాలజీ సంయుక్త ఆధ్వర్యంలో ఐదురోజుల జాతీయ వర్క్‌షాప్‌ను సోమవారం సెమినార్ హాల్లో ప్రారంభించారు. ఈ వర్క్‌షాపు 'హ్యాండ్లింగ్ ఆఫ్ ఎక్స్పెరిమెంటల్ ఆన్ అనిమల్స్' అనే అంశంపై ఐదు రోజుల పాటు నిర్వహిస్తారని ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆచార్య యం.విద్యావతి వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఉపకులపతి ఆచార్య డి.భారతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఔషధాలు ప్రయోగం చేసేటప్పుడు మానవులపై ప్రయోగించడానికి ముందే వాటిని జంతువులపై ప్రయోగించడం జరుగుతుం దన్నారు. ఇటువంటి ప్రయోగాలు చేసేటప్పుడు జంతువుల మీద పరిశోధనలు చేసే విధానం, పరిశోధన సమయం ఎలా సద్వినియోగం చేసుకోవాలో వివరించారు. హాని లేకుండా వాటిని ఔషధాలను ఏ విధంగా వినియోగించుకోవాలో తెలుసుకోవడం విద్యార్థులకు అవసరం అన్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులకు పూర్తిస్థాయిలో పరిజ్ఞానాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ఆచార్య పి.సుజాతమ్మ, విభాగాధిపతి ఆచార్య బి. శైలజ కోఆర్డినేటర్స్ ఏ.శ్రీదేవి, జి.రజిత పాల్గొన్నారు.

తెలుగు మహిళలకు ఎమ్మెల్సీ భరత్ క్షమాపణ చెప్పాలి

కుప్పం నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు అనసూయ

ప్రజాశక్తి- కుప్పం : చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ, జిల్లా వైసీపీ అధ్యక్షులు, కుప్పం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అయిన భరత్ తెలుగు మహిళలకు 'బహిరంగ క్షమాపణ చెప్పాలి..' అంటూ కుప్పం నియోజకవర్గ టిడిపి మహిళా అధ్యక్షురాలు డిమాండ్ చేశారు. సోమవారం నాడు పలువురు తెలుగు మహిళలు చిత్తూరు జిల్లా ఎమ్మెల్యే పై కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై రాష్ట్రవ్యాప్తంగా టిడిపి శ్రేణుల ఆధ్వర్యంలో ప్రజలు సైతం నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. కుప్పం పట్టణంలో సైతం రోజు వినూత్న పద్ధతిలో తమ నిరసనను తెలియజేసున్నామన్నారు. ఇందులో భాగంగా తెలుగు మహిళలు అమ్మవారి వేషధారణలో నిరసన తెలియజేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ అంశమై సామాజిక మాధ్యమాలలో స్పందించిన చిత్తూరు జిల్లా ఎమ్మెల్సీ మద్యం తాగి ఊగుతున్నారంటూ మహిళలను అవమానపరిచేలా పోస్ట్ పెట్టడం బాధాకరమన్నారు. కావున వెంటనే ఆయన తెలుగు మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ, పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి మహిళా నాయకురాలు చంద్రకళ, తిరుమగళ్, శారదమ్మ, వసంతమ్మ, సుగుణమ్మ, శ్యామల, పుష్ప, శకుంతలమ్మ పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షకి విశేష స్పందన

ప్రజాశక్తి -యాదమరి: రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు వారి గ్రామాల్లోనే వైద్య సేవలు అందించే ఉద్దేశంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సరోజ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. సోమవారం యాదమరి మండలంలోని మొర్దనపల్లి సచివాలయ పరిధిలో 180 కొత్తపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. కార్యక్రమాన్ని స్థానిక సర్పంచులు మీనా, వాసుదేవ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమానికి యాదమరి సిహెచ్ఓ లక్ష్మీ నారాయణ అధ్యక్షత వహించి ఆహుతులను వేదిక పైకి ఆహ్వానించారు. మొదటగా స్థానిక సర్పంచ్ మీనా, బుడితిరెడ్డి పల్లి సర్పంచ్ వాసుదేవరెడ్డి లను వేదికపైకి ఆహ్వానించారు. అనంతరం యాదమరి తహశీల్దార్ హనుమంతు, ఎంపీడీవో శివరాజన్ లు వేదిక పైన ఆసీనులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని గూర్చి ప్రజలకు అర్థమయ్యేలా తెలిపారు. అనంతరం కార్యక్రమంలో గతంలో కళ్ళు పరీక్షలు చేసుకున్న వారికి కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంకా యాదమరి వైద్యాధికారిని డాక్టర్ సురేఖ పాల్గొని శిబిరంలో అందించే వైద్య సేవలు గురించి వివరించారు.

ప్రజాశక్తి - ఎస్ఆర్ పురం : గ్రామీణ ప్రాంత ప్రజలకు జగనన్న ఆరోగ్య సురక్ష ఓ వరం గ్రామీణ ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చిత్తూరు డిఎంహెచ్వో, జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ రవి రాజ్ ఎంపీడీవో కష్ణయ్య తహశీల్దార్ లోకనాథ్ పిల్లై అన్నారు. సోమవారం మండలంలోని ఎ యం పురం గ్రామపంచాయతీ ఎ యం పురం గ్రామ సచివాలయం పరిధి లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ను మంగళవారం ఎ యం పురం సర్పంచ్ మల్లిక, నాయకులు అమత రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా డాక్టర్ రవి రాజు మాట్లాడుతూ బిపి షుగరు కంటి సమస్య కిడ్నీ గుండె సంబంధిత వ్యాధులను ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యుల ఆరోగ్య సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటి దుష్ప్రభావాల నుండి నాణ్యమైన వైద్యం అందించడం ప్రపంచ దేశాలలోని ఆంధ్రప్రదేశ్ గుర్తింపు దగ్గ రాష్ట్రంగా ఉండడంలో ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రమణ ప్రసాద్ రెడ్డి, ఎస్ఆర్ పురం వైద్యాధికారి డాక్టర్ పల్లవి , డాక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి , డాక్టర్ గౌరీ , గ్రామ సెక్రెటరీ కేశవులు, జనార్ధన్ లోకనాథరాజు, మణీ , జయరాజ్, ఆశా, అంగన్వాడి కార్యకర్తలు ఆరోగ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మండల టిడిపి అధ్యక్షునికి మాతృవియోగం

ప్రజాశక్తి-పెద్దపంజాణి: మండల టిడిపి అధ్యక్షులు ఆనంద్ కుమార్ తల్లి నారాయణమ్మ ఆదివారం మృతి చెందింది.స్థానిక నాయకులు సమాచారంతో మాజీ మంత్రి అమరనాథ్ రెడ్డి సతీమణి రేణుకా రెడ్డి, స్థానిక మండల పార్టీ నాయకులతో కలిసి నారాయణమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ నాయకులు గిరిధర్, మండల ప్రధాన కార్యదర్శి చలపతి, భాను ప్రతాప్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి- నగరి: స్థానిక పిసిఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆఫీస్ అసిస్టెంట్ షిప్ కోర్స్‌లో షార్ట్ హ్యాండ్ టైప్ రైటింగ్ బోధించుటకు ఎవరైనా డిగ్రీ, ఇంగ్లీష్ షార్ట్ హ్యాండ్, టైప్ రైటింగ్‌లో హయ్యర్ గ్రేడ్ పాసైన అభ్యర్థులు గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేయటానికి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కళాశాల ప్రిన్సిపాల్ కె.వెంకటాచలపతి పేర్కొన్నారు. ఈనెల 10వ తేదీ మంగళవారం లోపు ఆఖరి తేదీ ఆసక్తి ఉన్నవాళ్లు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కమిషనర్‌కు బోర్ ఆపరేటర్ల ధన్యవాదాలు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: కమిషనర్ డాక్టర్ జె.అరుణ చొరవతో ఆప్కాస్ నుంచి వేతనాలు అందుకున్నామని బోర్ ఆపరేటర్లు సంతోషం వ్యక్తం చేశారు. సోమవారం వారు నగర కమిషనర్ అరుణ, సహాయ కమిషనర్ గోవర్ధన్‌లను కలిసి శాలువాతో సత్కరించారు. పుష్పగుచ్ఛాలు అందించి ధన్యవాదాలు తెలిపారు. నగరపాలక సంస్థ వీలీన పంచాయతీల్లో బోర్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వారిని ఇటీవల ఆప్కాస్ పరిధిలోకి చేర్చారు. వీరంతా ఇటీవల ఆప్కాస్ పరిధిలో తొలిసారిగా వేతనాలను పొందారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని బోర్ ఆపరేటర్లు కమిషనర్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. చిత్తశుద్ధితో విధులు నిర్వహించి, నగరపాలక సంస్థకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా కమిషనర్ అరుణ వారికి సూచించారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE :: PALAMANER
O.S.No. 153 of 2019

BETWEEN :
Saptagiri Grameena Bank, Kolamasanapalle, reptd, by its Regional Manager, Madanapalle. ...Plaintiff
And :
1. R. Jayaraj,
2. C. Jagannadham .....Defendants

NOTICE

TO,
1. R. Jayaraj, S/o. Rajamanikyam, R/o. Radha Banglow, (Near Ex.M.P.P's. House) Old Pet, Palamaner, town, Post and Mandal, Chittoor Dist.
2.C.Jagannadham, S/o. Gopal, R/o. Chappidipalle Village and Post, Baireddipalle Mandal, Chittoor Dist.

Whereas the above suit filed by the plaintiff bank against you for recovery of the suit amount of Rs.67,868/- with further interest and cost is posted to 16.11.2023 for your notice. If you have any abjections, you can file the same in person or through your counsel on 16.11.2023 at 10.30 AM in the above case before This Hon'ble court, failing which the matter will be decided in your absence.

Sd/P. PARAMASIVAPPA, ADVOCATE FOR PLAINTIFF

IN THE COURT OF THE II ADDL. JUNIOR CIVIL JUDGE OF CHITTOOR
O.S.No. 1375 of 2022

Sapthagiri Grameena Bank, Bangarupalyam Branch, Rep by its Regional Manager ...Plaintiff
-versus-
P.Sarojamma ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS 5 AND 7

To
1.Smt Chittemma, W/o Shanmugam, Thummindapalyam Village and Post, Chittoor Mandal,Chittoor District
2.K.N.Ramamoorthy Naidu, S/o K.S.Navaneetham Naidu, Lakshmipuram Village, Ragimanupenta Post, Bangarupalyam Mandal,Chittoor District

Sir, Please take notice that the plaintiff bank has filed the above suit against you and others for recovery of the amount. The said suit is posted to 16.10.2023for your appearance. If you have got any objections you may appear on **16.10.2023 at 10-30 A.M** either in person or through an advocate and file your objections. If you fail to do so the matter will be decided ex-parte.

Sd/-M.SUBRAMANYAM REDDY
Advocate for Plaintiff
Chittoor, Date. 07-10-2023

IN THE COURT OF THE PRL. SR., CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.307 of 2019
O.S.No.233 of 2014

BETWEEN:
P.Suresh Kumar Surana ... Petitioner/Plaintiff
AND:
C.Balan @ Balachari (died) by L.Rs., ... Respondents/Defendant

NOTICE TO THE RESPONDENTS/ DEFENDANTS

To,
1) Smt.Vasanthi, aged 50 years,W/o Elumalai, D/o late C.Balan @ Balachari,Hindu, House-wife, r/a D.No.8-492/A,Gandhi Road, Thotapalyam, Chittoor.
2)Smt.Geetha, aged 45 years, W/o Hemadri, D/o late C.Balan @ Balachari, Hindu, House-wife, D.No.10-7/A, G.M. Colony, Gandhi Road, Thotapalayam, Chittoor.
3)Smt.Tamilselvi, aged 43 years, W/o Uma Shankar,D/o late C.Balan@ Balachari, Hindu, House-wife,r/a Tiruchanoor Village and Post,Tirupathi Rural Mandal, Chittoor District.
4) B.Palani, aged 42 years, S/o late C.Balan @ Balachari,Hindu, Business,r/a D.No.8-492/A, Gandhi Road, Thotapalyam, Chittoor.

Madams/Sir, The petitioner herein has filed the above petition against you and others in the above numbered suit and you being the respondents Nos.3 to 6/defendants Nos.3 to 6 informed that the above petition is posted to **19.10.2023** for your appearance. Hence you are directed to appear before the Hon'ble Court on **19.10.2023 at about 10.30 a.m.,** either in person or through advocate. If, you fail to appear before the Hon'ble Court, the matter will be decided on merits.

By order of the Court.

Sd/-K.G.THRIMOORTHY
Advocate for Petitioner
Chittoor, Date. 09-10-2023

IN THE COURT OF THE PRL. SR., CIVIL JUDGE OF CHITTOOR
I.A.No.306 of 2019
O.S.No.233 of 2014

BETWEEN:
P.Suresh Kumar Surana ... Petitioner/Plaintiff
AND:
C.Balan @ Balachari (died) by L.Rs., ... Respondents/Defendant

NOTICE TO THE RESPONDENTS/ DEFENDANTS

To,
1) Smt.Vasanthi, aged 50 years,W/o Elumalai, D/o late C.Balan @ Balachari,Hindu, House-wife, r/a D.No.8-492/A,Gandhi Road, Thotapalyam, Chittoor.
2)Smt.Geetha, aged 45 years, W/o Hemadri, D/o late C.Balan @ Balachari, Hindu, House-wife, D.No.10-7/A, G.M. Colony, Gandhi Road, Thotapalayam, Chittoor.
3)Smt.Tamilselvi, aged 43 years, W/o Uma Shankar,D/o late C.Balan@ Balachari, Hindu, House-wife,r/a Tiruchanoor Village and Post,Tirupathi Rural Mandal, Chittoor District.
4) B.Palani, aged 42 years, S/o late C.Balan @ Balachari,Hindu, Business,r/a D.No.8-492/A, Gandhi Road, Thotapalyam, Chittoor.

Madams/Sir, The petitioner herein has filed the above petition against you and others in the above numbered suit and you being the respondents Nos.3 to 6/defendants Nos.3 to 6 informed that the above petition is posted to **19.10.2023** for your appearance. Hence you are directed to appear before the Hon'ble Court on **19.10.2023 at about 10.30 a.m.**, either in person or through advocate. If, you fail to appear before the Hon'ble Court, the matter will be decided on merits.

By order of the Court.

Sd/-K.G.THRIMOORTHY
Advocate for Petitioner
Chittoor, Date. 09-10-2023